# ఇండియన్ పాలిటీ

## ప్రధాని - కేంద్ర మంత్రిమండలి

1. ప్రధానమంత్రి నియామక ప్రక్రియను సూచించే నిబంధన ఏది?
ఎ) 75 (2) బి) 75 (1) సి) 75 (4) డి) 75 (3)

2. ప్రధానమంత్రి కావడానికి అర్హత ఏమిటి?
ఎ) దేశపౌరుడై ఉండాలి
బి) 25 సంవత్సరాల వయోపరిమితి ఉండాలి
సి) లోక్‌సభ సభ్యుడు కావడానికి ఉండాల్సిన అర్హత ఉండాలి
డి) పైవన్నీ ఉండాలి

3. కిందివాటిలో ఏది సత్యం?
i) కేంద్ర మంత్రిమండలి సభ్యుడిగా నియమితులు కావాలంటే - లోక్‌సభ, రాజ్యసభల్లో ఏదో ఒకదానిలో సభ్యుడై ఉండాలి.
ii) ఉభయ సభల్లో సభ్యత్వం లేకపోతే నియమితులైన తర్వాత ఆరునెలల్లోపు సభ్యత్వం పొందాలి.
ఎ) i, ii రెండూ సత్యం బి) i, ii రెండూ అసత్యం
సి) i మాత్రమే సత్యం డి) ii మాత్రమే సత్యం

4. కేంద్రమంత్రి మండలి జీతభత్యాలు నిర్ణయించేది?
ఎ) రాష్ట్రపతి బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) పార్లమెంటు డి) సుప్రీంకోర్టు ధర్మాసనం

5. కేంద్రమంత్రి మండలి సమష్టిగా ఎవరికి బాధ్యత వహిస్తుంది?
ఎ) ఉభయ సభలకు
బి) లోక్‌సభకు
సి) రాజ్యసభకు
డి) ఎవరికీ బాధ్యత వహించాల్సిన అవసరం లేదు

6. కేంద్రమంత్రి మండలి రాష్ట్రపతి విశ్వాసమున్నంతవరకు పదవిలో కొనసాగుతుందని సూచించే నిబంధన ఏది?
ఎ) 75(2) బి) 75(3) సి) 75(4) డి) 75(5)

7. కేంద్ర మంత్రిమండలి సలహాను రాష్ట్రపతి 'తప్పక' పాటించాలని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా సూచించారు?
ఎ) 45వ బి) 44వ సి) 43వ డి) 42వ

8. కిందివాటిలో సరికానిది ఏది?
ఎ) దేశపాలన అంతా రాష్ట్రపతి పేరు మీదనే నిర్వహిస్తారు.
బి) రాష్ట్రపతి ద్వారా పరిపాలన నిర్వహించేటప్పుడు న్యాయస్థానాలు ప్రశ్నించరాదు.
సి) ఉపరాష్ట్రపతి లేదా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించినప్పుడు వారి చర్యలను న్యాయస్థానాలు ప్రశ్నించవచ్చు.
డి) ప్రధాని సలహా మేరకు కేంద్రమంత్రులకు రాష్ట్రపతి శాఖలను కేటాయిస్తారు.



www.eenadupratibha.net
www.eenadupratibha.net

**9.** కేంద్ర మంత్రిమండలిలోని సభ్యులు తమ చర్యలకు వ్యక్తిగతంగా ఎవరికి బాధ్యత వహిస్తారు?

ఎ) ప్రధానికి బి) ఉపరాష్ట్రపతికి సి) రాష్ట్రపతికి డి) ఎవరికీ కాదు

**10.** కేంద్ర మంత్రిమండలి సమష్టి బాధ్యత గురించి సూచించే నిబంధన ఏది?

ఎ) 75(5) బి) 75(4) సి) 75(2) డి) 75(3)

**11.** దేశపాలనలో ప్రధాని అధ్యక్షతన ఉన్న మంత్రి మండలికి ఏ విధమైన అధికారాలు ఉంటాయి?

ఎ) నామమాత్రపు బి) వాస్తవ అధికారాలు

సి) నామినేటెడ్ డి) అన్నీ

**12.** కిందివాటిలో సరైంది గుర్తించండి.

ఎ) ప్రధాని సలహాతో రాష్ట్రపతి కేంద్రమంత్రులకు శాఖలు కేటాయిస్తారు [ఆర్టికల్ – 77 (1)]

బి) కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలను ప్రధాని రాష్ట్రపతికి తెలియజేస్తారు [ఆర్టికల్ – 78(1)]

సి) రాష్ట్రపతి కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలను స్వయంగా తెలుసుకోవచ్చు [ఆర్టికల్ – 78(2)]

డి) పైవన్నీ సరైనవే

**13.** కేంద్ర మంత్రిమండలి నుంచి ఎవరినైనా తొలగించేది ఎవరు?

ఎ) ప్రధాని బి) రాష్ట్రపతి సి) స్పీకర్ డి) ఎవరూ కాదు

**14.** కేంద్ర మంత్రిమండలి, ప్రధాని ఎవరి సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు?

ఎ) లోక్‌సభ స్పీకర్

బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

సి) రాజ్యసభ ఛైర్మన్

డి) రాష్ట్రపతి

**15.** కేంద్ర మంత్రిమండలి పరిపాలనలో రాష్ట్రపతికిచ్చే సలహాలను న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు (సవాలు చేయరాదు) అనేది ఏ నిబంధన?

ఎ) 74(2)వ బి) 74(3)వ సి) 78వ డి) 79వ

**16.** కిందివాటిలో సరైంది?

i) రాజ్యాంగంలో ఉపప్రధాని పదవి లేదు.

ii) ఇంతవరకు ఆరుగురు ఉప ప్రధానులుగా పదవి నిర్వహించారు.

ఎ) i మాత్రమే సరైంది బి) i, ii రెండూ సరైనవే

సి) ii మాత్రమే సరైంది డి) i, ii రెండూ సరైనవికాదు

**17.** ఏ సభలోనూ సభ్యుడు కాకుండా ప్రధాని అయిన వ్యక్తి ఎవరు?

ఎ) చరణ్‌సింగ్ బి) దేవెగౌడ

సి) ఇందిరా గాంధీ డి) పి.వి నరసింహారావు

**18.** నిబంధన 71(1) ప్రకారం రాష్ట్రపతికి దేశపాలనా నిర్వహణలో సహాయకుడెవరు?

ఎ) ఉపరాష్ట్రపతి బి) ప్రధాని

సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి) లోక్‌సభ స్పీకర్

**19.** కింది నిర్వచనాలు/ అభిప్రాయాలను – వాటిని వ్యక్తం చేసిన వారితో జత చేయండి.

1) ప్రధాని సూర్యుడైతే, సూర్యుడి చుట్టూ తిరిగే గ్రహాలే మంత్రులు — A) హెరాల్డ్ లాస్కీ

2) ప్రధాని అనే అక్షం చుట్టూ ప్రభుత్వం పరిభ్రమిస్తుంది. — B) లార్డ్ మోర్లే

3) రాజ్యమనే నావకు ప్రధాని చోదక చక్రం లాంటివాడు — C) ఐవర్ జెన్నింగ్స్

4) మంత్రుల్లో ప్రథముడు, కేంద్ర మంత్రిమండలి అనే ప్రాకారానికి మూలస్తంభం లాంటివాడు ప్రధాని — D) రామ్‌సే మూర్

ఎ) 1-C, 2-A, 3-D, 4-B　　బి) 1-D, 2-C, 3-A, 4-B

సి) 1-B, 2-D, 3-A, 4-C　　డి) 1-B, 2-A, 3-B, 4-D

**20.** రాష్ట్రపతి ఎవరి సలహాతో లోక్‌సభను రద్దు చేయవచ్చు?

ఎ) లోక్‌సభ స్పీకర్　　బి) ఉపరాష్ట్రపతి

సి) ప్రధాని　　డి) ఎవరి సలహా అవసరం లేదు

**21.** కిందివాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.

ఎ) కేంద్రమంత్రి మండలి అధ్యక్షుడు ప్రధాని

బి) ప్రధాని లోక్‌సభ నాయకుడు

సి) ప్రధాని వాస్తవ కార్యనిర్వహణాధికారి, ప్రభుత్వాధినేత

డి) పైవన్నీ సరైనవి

**22.** రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేయడం వల్ల ప్రధాని పదవి చేపట్టినవారెవరు?

ఎ) చంద్రశేఖర్　　బి) వి.పి. సింగ్

సి) మన్మోహన్‌సింగ్　　డి) ఇందిరా గాంధీ

**23.** కింది నినాదాలు – ప్రధానుల పేర్లను జత చేయండి.

1) బికారీ హఠావో — A) వాజ్‌పేయీ

2) దేశ్ బచావో, దేశ్ బనావో — B) ఇందిరా గాంధీ

3) జైవిజ్ఞాన్, జైజవాన్, జైకిసాన్ — C) రాజీవ్ గాంధీ

4) గరీబీ హఠావో — D) పి.వి. నరసింహారావు

ఎ) 1-B, 2-A, 3-C, 4-D　　బి) 1-D, 2-C, 3-B, 4-A

సి) 1-C, 2-D, 3-A, 4-B　　డి) 1-B, 2-C, 3-D, 4-A

**24.** కిందివాటిలో సరైంది?

i) ఒక వ్యక్తి ప్రధానిగా నియామకానికి ముందే లోక్‌సభలో మెజారిటీ నిరూపించుకోవాలి.

ii) ప్రధానిగా నియమితులైన తర్వాత నిర్ణీత గడువు లోపల మెజారిటీ నిరూపించుకోవచ్చు.

ఎ) ii మాత్రమే సరైంది　　బి) i మాత్రమే సరైంది

సి) i, ii రెండూ సరైనవే　　డి) i, ii రెండూ సరైనవి కాదు

**25.** వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

ఎ) 1965　　బి) 1966　　సి) 1964　　డి) 1963

**26.** ప్రధాని ఇందిరా గాంధీకి సంబంధించి కిందివాటిలో సరైన అంశాలను గుర్తించండి.

ఎ) తొలి మహిళా ప్రధాని
బి) తొలిసారి పోఖ్రాన్ అణుపరీక్ష నిర్వహణ
సి) 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికకు రూపకల్పన చేశారు
డి) 14 బ్యాంకులను జాతీయం చేశారు
ఇ) అన్నీ సరైనవే

**27.** కింది అంశాలను అవి జరిగిన సంవత్సరాలతో జత చేయండి.

1) తొలిసారి పోఖ్రాన్ అణుపరీక్ష నిర్వహణ — A) 1970
2) కార్గిల్ యుద్ధం — B) 1969
3) రాజభరణాల రద్దు — C) 1998
4) బ్యాంకుల జాతీయీకరణ — D) 1974

ఎ) 1-B, 2-D, 3-C, 4-A
బి) 1-D, 2-C, 3-A, 4-B
సి) 1-C, 2-B, 3-A, 4-D
డి) 1-A, 2-C, 3-B, 4-D

**28.** ప్రభుత్వ నిర్ణయాలను ప్రధాని రాష్ట్రపతికి తెలియజేయాలని సూచించే నిబంధన?

ఎ) 76వ బి) 77వ సి) 78వ డి) 79వ

**29.** ఉప ప్రధానిగా చేసి ప్రధాని అయిన ఏకైక వ్యక్తి?

ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్
బి) మొరార్జీ దేశాయ్
సి) దేవీలాల్
డి) ఎవరూ కాదు

**30.** భోఫోర్స్ ఆయుధాల కొనుగోలు విషయంలో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీని వివరణ కోరిన రాష్ట్రపతి?

ఎ) ఆర్. వెంకట్రామన్
బి) వి.వి. గిరి
సి) జ్ఞానీ జైల్‌సింగ్
డి) ఎవరూ కాదు

**31.** కిందివాటిలో వాజ్‌పేయీకి సంబంధించిన సరైన అంశాన్ని/ అంశాలను గుర్తించండి.

ఎ) ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగించిన తొలి ప్రధాని
బి) కార్గిల్ యుద్ధాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న ప్రధాని
సి) రెండోసారి పోఖ్రాన్ అణుపరీక్ష నిర్వహణ
డి) పైవన్నీ సరైనవే

**32.** తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఎంత కాలం సేవలందించారు? సుమారు....

ఎ) 10 సంవత్సరాలు
బి) 18 సంవత్సరాలు
సి) 15 సంవత్సరాలు
డి) 6 సంవత్సరాలు

**33.** కిందివాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.

i) మొరార్జీ దేశాయ్ ఒక్కరే ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి, రెండు రోజులు పాలన కొనసాగించారు, అది 74(1) నిబంధనకు విరుద్ధం

ii) అలా చేయడం విరుద్ధం కాదు

ఎ) ii మాత్రమే సరైంది
బి) i, ii రెండూ సరైనవే
సి) i, ii రెండూ సరైనవి కాదు
డి) i మాత్రమే సరైంది

**34.** కింది అంశాలను, వాటిని నిర్వహించిన ప్రధానులతో జత చేయండి.

1) అమెరికాతో అణు ఒప్పందం — A) లాల్‌బహదూర్ శాస్త్రి

2) భారత్ నుంచి లాహోర్‌కు బస్ ప్రారంభించింది — B) ఇందిరా గాంధీ

3) తాష్కెంట్ ఒప్పందం — C) వాజ్‌పేయీ

4) రాజభరణాల రద్దు — D) మన్మోహన్ సింగ్

ఎ) 1-D, 2-C, 3-A, 4-B బి) 1-B, 2-A, 3-D, 4-C

సి) 1-C, 2-B, 3-A, 4-D డి) 1-C, 2-A, 3-B, 4-D

**35.** జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత ప్రధాని అయిన వ్యక్తి?

ఎ) లాల్‌బహదూర్ శాస్త్రి బి) ఇందిరా గాంధీ

సి) గుల్జారీలాల్ నందా డి) మొరార్జీ దేశాయ్

**36.** కాంగ్రెసేతర మొదటి ప్రధాని ఎవరు?

ఎ) వి.పి. సింగ్ బి) దేవెగౌడ సి) వాజ్‌పేయీ డి) మొరార్జీ దేశాయ్

**37.** పదవిరీత్యా ప్రధాని కిందివాటిలో దేనికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు?

ఎ) జాతీయ ప్రణాళికా సంఘం బి) జాతీయ అభివృద్ధి మండలి

సి) జాతీయ సమగ్రతా మండలి, అంతర్రాష్ట్రమండలి డి) పై అన్నింటికి

**38.** కిందివాటిని సరిగా జత చేయండి.

1) షాడో కేబినెట్ — A) ముఖ్యమంత్రులు

2) కిచెన్ కేబినెట్ — B) బ్రిటన్

3) పార్లమెంట్‌కు తల్లిలాంటిది — C) అమెరికా

4) ఆంతరంగిక కేబినెట్ — D) బ్రిటన్

ఎ) 1-B, 2-C, 3-D, 4-A బి) 1-C, 2-D, 3-B, 4-A

సి) 1-D, 2-B, 3-A, 4-C డి) 1-A, 2-D, 3-C, 4-B

**39.** కిందివాటిలో పి.వి. నరసింహారావుకు సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.

ఎ) నూతన ఆర్థిక విధానానికి పునాది

బి) తెలంగాణ నుంచి ఎన్నికైన ప్రధాని

సి) లుక్ఈస్ట్ అనే విదేశాంగ విధానాన్ని రూపొందించారు

డి) రైతు బాంధవుడు

**40.** జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత నూతన విదేశాంగ విధానాన్ని రూపొందించిన ప్రధాని?

ఎ) ఐ.కె. గుజ్రాల్ బి) ఇందిరా గాంధీ

సి) వాజ్‌పేయీ డి) ఎవరూ కాదు

**41.** సంకీర్ణ మంత్రిమండలిలో ఎక్కువకాలం ప్రధానిగా చేసినవారు?

ఎ) దేవెగౌడ బి) వాజ్‌పేయీ

సి) మన్మోహన్ సింగ్ డి) వి.పి. సింగ్

**42.** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనని ప్రధాని ఎవరు?

ఎ) వి.పి. సింగ్ బి) చంద్రశేఖర్ సి) దేవెగౌడ డి) వాజ్‌పేయీ

**జవాబులు**

**1-బి; 2-డి; 3-ఎ; 4-సి; 5-బి; 6-ఎ; 7-డి; 8-సి; 9-సి; 10-డి; 11-బి; 12-డి; 13-బి; 14-డి; 15-ఎ; 16-బి; 17-డి; 18-బి; 19-ఎ; 20-సి; 21-ఇ; 22-డి; 23-సి; 24-ఎ; 25-ఎ; 26-ఇ; 27-బి; 28-సి; 29-బి; 30-సి; 31-డి; 32-బి; 33-డి; 34-ఎ; 35-సి; 36-డి; 37-ఇ; 38-ఎ; 39-డి; 40-ఎ; 41-సి; 42-బి.**

**రచయిత: మెరుపుల నారాయణమూర్తి**

www.eenadupratibha.net
www.eenadupratibha.net